

మబ్బులొచ్చాయి

"రాధా! త్వరగా టీ చెయ్యి. సినిమాకెళ్దాం" అన్నాడు గోపాలం కోటిప్పుతూ" అన్నాడు గోపాలం కోటు విప్పుతూ—కథల్లో, గోరువంక చిలకమ్మని పలకరించవలసిన పద్ధతిలో.

సావడికి కుడివేపు ఉన్న నట్టింటి కిటికీగుండా వంటింట్లోకి శ్రద్ధగా చూస్తోంది రాధ.

"అ జీవితా సరసం అన్నాడు గోపాలం పడక కుర్చీలో కూర్చుని బూటిప్పుతూ" అన్నాడు గోపాలం పేము కుర్చీలో కూర్చుని బూటు విప్పుతూ.

"ష్" అంది రాధ వంటింటిమీది దృష్టి మళ్ళించకుండానే.

గోపాలం రాధవంక తలతిప్పి చూశాడు. రాధ గోపాలంవైపు చూడకుండానే చెయ్యి మాత్రం సారించి రమ్మనట్లు వేళ్లు ఆడించింది.

"అందమైన అమ్మాయి చెయ్యి ఊపి నట్టుంది" అనుకున్నాడు గోపాలం.

రాధ అమ్మాయి. రాధ అందంగా ఉంటుంది.

రాధ చెయ్యి ఊపి పిలిచింది కూడా.

"ఏమిటి సంగతి?" అన్నాడు గోపాలం లేవకుండానే.

ఈసారి ఇద్దరు 'ష్' అని అతన్ని మందలించారు.

ఏదో ఉంది విశేషం అని చటుక్కున నిర్ధారణ చేసుకుని వంటింట్లోకి నడిచాడు గోపాలం. కిటికీలోంచి శ్రద్ధగా, ఊపిరి బిగబట్టి చూస్తున్న రాధ కొంచెం జరిగింది. గోపాలం వంటింట్లోకి తొంగిచూసి కెవ్వుమన్నాడు నిశ్శబ్దంగానే. అయినా రాధ కంగారుపడి, ఇందాకటి అందమైన వేళ్లతో గోపాలం పెదిమలను అదిమి కేకింతను వారించింది.

నిజానికి గోపాలం కేకింతకాని, రాధమ్మ 'ఇష్' అనడంకాని వంటింట్లో ఎవరికీ వినబడలేదు. లోపల నానా హడావుడిగా ఉంది. గుప్పెప్పచెప్ప చూచిన గోపాలరావుకి కంటికి నిండుగా మనుషులు కనబడ్డారు. చెవినిండా గోల వినపడింది. వెపసం ఘాటుతో ముక్కుకి మతిపోయింది.

[illegible]

లోపల వేపుడాల టూర్నమెంటు జరిగిపోతోంది. ఒక పెద్ద సాంపేట దొడ్డమ్మగారు భారీఎత్తున దుక్కల్లాంటి కంద ముక్కలు వేయించేస్తున్నారు పెద్ద అట్లకాడ పట్టుకొని. ఆ ముక్కలికి తగినంత పెద్ద బూరెలమూకుడూ దాన్ని మోయ తగినసైజులో పెద్ద ఇనప పొయ్యీ ఉన్నాయి. ఆదివారాలలో తలంట్లు పోసుకునే రోజునే గోపాలం తాలూకు సంసారంవారు ఆపొయ్యిని వాడకంలోకి తెస్తారు. రాధమ్మ దృష్టిలో గోపాలం చేసే అవకతవక ఖర్చులా ఆ పొయ్యిలో కర్రలు జ్వలించాయి.

దొడ్డమ్మగారి పక్కనే ఒక చిన్నసైజు బుచ్చి కక్కగారు ఒక పెద్ద కుంపటిమీద చిన్న మూకుడుంచి ఓ మాదిరి సైజు బంగాళదుంప ముక్కలు వేయించేస్తున్నారు. ఆ కుంపట్లో కణకణమండే చింతబొగ్గులు గోపాలం దృష్టిలో రాధమ్మ ఖర్చులా కరిగిపోతాయి. ఆ పొయ్యికీ ఈకుంపటికీ మధ్య పడిఉన్న నూనెగిన్నె, మూడోతారీఖు పొద్దున్న మూలపడిఉండే గోపాలంపు మనీపర్సులా దిగాలు మొహం పెట్టి "ఓ యజమానీ! నిస్సహాయురాలను సుమా!" అంది.

ఈ ఆర్తనాదంవిన్న గోపాలరావు వంటింట్లో జరుగుతున్న టూర్నమెంటు రంగంమీదికి ఉరకడానికి ఉద్యుక్తుడయ్యాడు. కాని మూకుళ్లో వేగుతున్న దుక్కల్లాటికంద ముక్కలకు దిక్కుమొక్కూ లేక నానా అల్లకల్లోలంగా ఎగిరెగిరిపడుతూ ఉంటే తను వెళ్ళినా అక్కడి జనం కంటికి ఆనకపోవచ్చునని తోచి విరమించుకున్నాడు.

వంటింటికి అవతలగా చిన్న మెట్రోపాలిటన్ పెరడుఉంది. ఆ పెరట్లో ఒక పెద్దాయన అంగోస్త్రం కట్టుకుని పిట్టగోడకి చేరబడి విలాసంగా కాలుమీదకాలు వేసుకొని, అర్ధనిమీలిత నేత్రుడై బట్టతలనిఓదార్చుకుంటున్నాడు. ఆయన బొజ్జమీద ఓ దిట్టమైనపాప అట్టముక్క ఒకటి పెట్టి మసిబొగ్గుతో బొమ్మవేసుకుంటూ పాడుతోంది. ఆ చిన్న పెరడులో ఇంకా మిగిలిన కొద్ది చోటి చోటులోనూ బుద్ధిమంతుడివలె కనపడే ఒక అబ్బాయి అతి హాదుపుగా మఠం వేసుకుకూర్చుని పెద్దాయనచెప్పే దాశిక

ర్చులు చిన్నసైజు పద్దుపుస్తకంలో రాస్తున్నాడు. ఇంకా మిగిలిన కొద్దిచోటులోనూ కొంచెం బొద్దుగా బంగారుబొమ్మలా ఉన్న ఒక ముద్దరాలు మోకాళ్ళపై గడ్డం ఆనించి పచ్చని పాదాలను ప్రేమతో కౌగలించుకున్న వెండిపట్టీలను మునివేళ్ళతో నిమురుతూ, పద్దులురాస్తున్న అబ్బాయివంక ఎంతో ఆప్యాయంతో, అంతకు మించిన గౌరవంతో ఇంకెంతో భక్తితో రెప్పవాల్చకుండా చూస్తూంది.

ఈ కమనీయ దృశ్యాన్ని రెండుక్షణాలు చూసిన గోపాలం అరక్షణంపాటు పెరట్లోని అమ్మాయిని సోయగాన్ని మెచ్చుకొని మూడోక్షణంనుండి రాధవంక ప్రశ్నార్థంగా చూడడం ప్రారంభించాడు.

"ఏమో!" అన్నాయి రాధకళ్లు. ఆమె నల్లటి కనుబొమలు చిత్రంగా పైకి లేచి చిన్న వంపుతిరిగాయి.

"బాణంవెయ్యనా నాన్నా వాళ్లమీద?" అన్నాడు రాధ చెంగుచాటున ధనుర్ధారుడైదాగిఉన్న శంకరం.

'ఛప్' అన్నాడు గోపాలం.

"ఉష్" అంది రాధ మళ్లీ గోపాలం పెదిమలను ఇందాకటి అందమైన మునివేళ్ళతో అదుపుచేస్తూ.

'హుఁ' అని గోపాలం విసుక్కుపోయాడు.

వంటింట్లో ఎవరో ఫెళఫెళ నవ్వారు. గోడ, కిటికీ, దాన్ని పట్టుకున్న గోపాలరావు, రాధ, శంకరం, వాడి విల్లమ్ములు అదిరిపోవడం జరిగింది.

పూర్వం రాజులు ద్వంద్వ యుద్ధాలు చేస్తూఉండేవారు. కథలు అయిపోవస్తూండగా విజయసింహుడికీ, ద్రోహంచేసిన దుర్జయుడు లేక దుర్ముఖుడికీ పోరాటం జరిగేది. అపుడు వాళ్లు సరాసరి నోరుమూసుకు తన్నుకోవడం, పొడుచుకోవడం ద్వారా సంగతి సందర్భాలు ఓ పట్టాన తేల్చుకునేవారుకారు.

"ఓరీ! దుర్మతీ సింగంబుముందు జింక పిల్ల గాటుమా? నాముందు నీవేడ! ఇదె వధించితి" అని విజయుడు అనేవాడు. "ఓరీ కబుర్లకేమిలెమ్ము. కాసుకొమ్ము. ఇదె వధింతు సుమ్ము" అని దుర్ముఖుడు బదులు చెప్పేవాడు. ఈ ధోరణిలో మంచీ చెడ్డా మాట్లాడుకుంటూ పోట్లాడుకునేవారు.

కందముక్కలు భారీఎత్తున వేయించేస్తున్న దొడ్డమ్మగారు, బంగాళాదుంపలు వేయిస్తున్న బుచ్చికక్కిగారిని హేళన చేస్తూ ఫెళ్లున నవ్వింది.

"ఏమండో ఒదినా! ఎందుకమ్మా ఆవేశం? కూరొండుతున్నానని ఒప్పుకోరాదు? వేపడం అంటే మజాకా కాదు - ఎవరికి పడితే వాళ్లకి ఒళుపాచ్చీసిడానికి" అంటూ ఇంకో గరిటడు నూనె కంద

ముక్కలమీద పోసింది.

బుచ్చికక్కిగారు విలాసంగా నవ్వుతూ, అరమోడ్పు కన్నులతో బంగాళదుంపలవంక చూసింది. "పోదురూ. మీరు బొత్తిగా ఇది......ఏదో శాస్త్రం చెప్పినట్టుంది...కాపోయినా, అలా నూనె దిమ్మరించీసుకుంటే కడుపులో వికారం పెట్టేదు? పైగా ఉడకేసి వార్చి పుల్లపెట్టి మరీ వేయిస్తున్నారాయె...వేపడం అంటే ఇది. నేవలీకం ఉండదమ్మా?" అంటూ పెంకుముక్కలతో మూకుడునిపైకెత్తి ఒక్కసారి కుదపాయించింది. బంగాళదుంపముక్కలన్నీ హాలోమంటూ పైకెగిరి గోలోమంటూ మళ్లీ మూకుట్లో పడ్డాయి.

గోపాలరావు భరించలేకపోయాడు ఈ ధోరణి. కొత్త భయస్థుడవటంవల్ల పెళ్ళాం చెయ్యి, కుర్రాడి రెక్కా పట్టుకుని, సరాసరి హాలులోకి వచ్చేశాడు.

"ఎవరు వాళ్లు" అన్నాడు కోపంగా.

రాధ నవ్వింది. "వెళ్లి అడగండి. ఎవరో మీ వాళ్లేట."

"నాకు తెలీదు" అన్నాడు గోపాలం.

"మీ కొడుకు నడగండి. వాడే లోపలికి పిలిచాడు."

గోపాలం ఆలోచించాడు. ఈ విషయం ఇక్కడ కాదు మాట్లాడవలసింది. మూడిళ్ల అవతల మీసాలరావు ఇల్లుంది. వాడు ఊళ్లో లేడు. తాళం చెవులు తనదగ్గిరే ఉన్నాయి. అక్కడికి పోయి మంచీ చెడ్డా మాట్లాడుకోవడం మంచిదనుకున్నాడు.

"మీసాలం ఇంటికి పద" అన్నాడు.

"ఎందుకండీ. మీరే పలకరించి అడగరాదు?" అంది రాధ.

"కాదు నీకు తెలీదు. ముందక్కడికి పద. స్థిమితంగా మాట్లాడుకుందాం...పద పద పద" అన్నాడు గోపాలం.

"పదండి" అంది రాధ అలమారులోంచి తాళం చెవులు పట్టుకొస్తూ.

"ఇదెలాగ? 'ఇక్కడ దొంగతనములు చేయరాదు' అని బోర్డు కడదామా!" అన్నాడు గోపాలం హడావుడిగా వడుస్తూనే నవ్వుతూ.

"మరే యజమాని త్వరలోనే తిరిగి రాగలడు జాగ్రత్త అని సరా కూడా

రాయండి" అంది రాధ.

గోపాలరావు ఇంట్లో చతికిలబడ్డాక, "గబగబ చెప్పండి" అన్నాడు గోపాలం.

"నువ్వు చెప్పరా" అంది రాధ కొడుకుని మోచేత్తో పొడుస్తూ.

"నువ్వే చెప్పు నేను ఊ కొడతాను" అన్నాడు శంకర్రావు.

"ఉద్ధరిస్తావు...అదికాదండీ నేనేమో వంటింట్లో కుంపటి రాజేస్తున్నాను. వీడు హాల్లో ఆడుకుంటున్నాడు. అంతలో ఎవళ్లో గబగబ మాట్లాడేస్తున్నారు. తీరా వచ్చిచూస్తే వీళ్లు, వాళ్లెవళ్ళో ఎలా వచ్చారో - మీ బుల్లిబాబునే అడగండి" అంది రాధ.

అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రములో అధికముగా చక్కెరపోవుట అతిమూత్రవ్యాధిఅంటారు.(**Diabetes**) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు. దనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇన్‌జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. దానివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్‌జెక్షన్ల గుణము వున్నంతకాలము మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి తరచుగా చక్కెరతో మూత్రము బయలు వెడలటము. దురద మొదలైనవి ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స, దీన్ని వాడటం వల్ల వెనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రములో చక్కెర తగ్గించి అత్యధికమూత్రము గూడ నివారిస్తుంది మూడు రోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది దీనికి పత్యం లేదు. ఇన్‌జెక్షన్లు అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము

VENUS RESEARCH LABORATORY

Post Box No. 587, Calcutta (A P W)

"నువ్వు చెప్పరా" అన్నాడు గోపాలం.

"అదికాదు నాన్నా...మరేమో..."

"ఒరేయ్ చిన్నా. నీకు సినిమా ఇష్టమేనా?"

"హిందీ తెలుగూ ఇష్టంలేవు. ఇంగ్లీషు"

"రైట్ - ఇంగ్లీషు సినిమాకి తీసుకెళ్తాను కాని.."

"అదేమిటండీ - బొత్తిగా మతిపోయిందేవిటి? వాళ్ళ నింట్లో వదిలేసి సినిమా కెళ్తారా?" అంది రాధ.

గోపాలం విసుక్కున్నాడు. "చెప్పు బాబూ. వాళ్లెవరో గబుక్కున చెప్పెయ్ చూద్దాం."

శంకరం చెప్పేశాడు చకచక. "అదికాదు నాన్నా మరేమో ... నేను ఆడుకుంటున్నా, బండొచ్చింది - వాళ్లు దిగి లోపలికొచ్చారు మీ నాన్నేడీ అన్నారు. గోపాలరావుగారి ఇల్లేనా అన్నారు. అవునండి. లోపలికి రండి. కూర్చోండి. మంచినీళ్ళు కావాలాండి. మా నాన్న లేడండి. ఇప్పుడే వస్తాడండి" అని చెప్పాను. ఓ పెద్దావిడ లేదు? ఆవిడేం, నన్నెత్తుకుని 'నా తండే' అని ముద్దుపెట్టుకుంది నాన్నా. మళ్ళీనేమో దింపాక ఏమండి మీకు కాఫీ కావాలా ఓల్టీనా ఆర్లిక్సా అని అడిగాను. అప్పుడేమో..."

"చాలు బాబూ చాలు.. ఎవరు రాధా. చెప్పరాదూ?" అన్నాడు గోపాలం.

"అయ్యో కర్మ! నాకు తెలీదండి! మీరు మప్పిపెట్టారుగా బుద్ధులు. అందుకని వీడే లోపలికి పిల్చి మర్యాద చేసేశాడు. నేను వంటింట్లోంచి వచ్చేసరికే వాళ్లు వట్టింటో సామాను సర్దేసుకున్నారు."

"అదేంమాట ఆ మాటను చెప్పెయ్. కుర్రాడికి మంచిబుద్ధులు నేర్పడం తప్పా? ఇంటికొచ్చినవాళ్ళని పొండని తిట్టమని, నేర్పమంటావా? వాడికి తోచింది వాడు బాగానే చేశాడు...వాడికన్నా, ఆఖరికి నాకన్నా తెలివైనదానివనుకునే నువ్వేం చేశావంట? ముక్కు మొహం ఎరగని పరాయివాళ్ళని వంటింట్లో ముక్కల వేపుడాలుచేసుకోమని విచ్చలవిడిగా వదిలిపెట్టేసి పైగా కిటికీలోంచి తొంగిచూస్తున్నావా? మీరెవరండి? ఏవూరు? దొంగలా దొరలా? మీకు నేను తెలుసా? మా ఆయన తెలుసా? లేపోతే మా అబ్బాయితో పరిచయం మాత్రమేనా?' అవటాని మంచీ చెడ్డా అడగద్దు?" అన్నాడు గోపాలరావు.

రాధ మొహం ముడుచుకుంది. "ఇదిగో చూడండి. వాళ్ళెవరో పెద్దమనుషులు. ఇంటికొచ్చారు. మర్యాదచేశాను. పెద్దవాళ్ళున్నారుకాబట్టి నలుగురికీ వాళ్లే ఉడకేసి పడేస్తామన్నారు. మీ వాళ్లు కదా అనీ, వాళ్ళమాట కాదనలేకా సరే అన్నాను. మీకూ తెలీపోతే వెళ్లిపోతారులెండి. అంతే కాని వాళ్లు దొంగలనడం తప్పుకాదండీ .. మనుషులమీద బొత్తిగా ఇంత అపనమ్మకం అయితే ఎలాగ ?"

గోపాలం జాలిగా, కొంచెం హేళనగా మందహాసం చేశాడు. హుఁ అన్నాడు.

"చూడు రాధా! అందుకే ఆడవాళ్ళని ఆడవాళ్లు మొగాళ్లని మొగాళ్లు అన్నారు. నువ్వు నిజంగా చిన్నపిల్లవి సుమీ నీకు తెలీదుకాని, ఇలా మొగుళ్లకి తెలిసినవాళ్లనుకుని పెళ్ళాలు, పెళ్ళాల చుట్టాలు కాబోలని మొగుళ్లు ఊహించుకుని, అమాంతంగా వచ్చేచుట్టాలకు ఇల్లు వదిలిపెట్టి గుల్లచేసుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. హుఁ నీకేం తెలుసు చిన్నదానివి. లోకంలో ఈమధ్య అధర్మం, అసత్యం, వంచన, మోసం, టోకరా ఎంతగా పెచ్చేగి పోయాయో నీకేంతెలుసు? పేపరు చదివితేగా?.. కనీసం కథలేనా చదవవాయె; ఇల్లాంటివాళ్ళని, చూస్తూ చూస్తూ ఎలా నమ్మను?"

గంభీరోపన్యాసానికి మురిసిపోయాడు గోపాలరావు.

రాధ గుఁయ్యిమంది "ఇంతకీ వాళ్ళు టోకరా మనుషులంటారు. ఎలా అన బుద్ధేసిందండీ ఆ మాట!"

గోపాలం జాలిగా నవ్వాడు మళ్ళా. "నాకు తెలుసుగా! నువ్వలా అంటావని దొంగలంటే గళ్లలుంగీ నల్లబనీను వేసుకుని కోరమీసాలు మెలేసుకుంటూ వస్తారని నీ ఊహ, కాబోలు ... ఇప్పుడు మనింటికొచ్చారు చూడు. వీళ్లోకరకం ఘరానా లన్నమాట. నేను లేనపుడు వచ్చేశారా. నవ్వుతూ పేలుతూ నాలుగు రోజులుండి సుష్టుగా వండుకు తినేస్తారు. ఉప్పూ పప్పూ అయిపోయాక ఏ చెంబో చేంతాడో పట్టుకు చక్కాపోతారు. అంతే. చూడు కావలస్తే".

"మీకేం ఆబెంగవద్దులెండి. ఉప్పూ పప్పూ, ఆఖరికి ఆ కూరముక్కలు కూడా వాళ్లే తెచ్చుకున్నారు. మీ చెంబూ చేంతాడూ అంతకన్న వాళ్లకక్కర లేదు." అంది రాధ.

"నీకు తెలీదు రాధా లోకం పోకడ."

"మీ కంతకన్న తెలీదు. తెలిస్తే కనబడ్డ వాళ్లందరినీ దొంగా దొరా అని చేరీజు వేసుకుంటూ కూర్చోరు. వెళ్లి మంచీ చెడ్డా మాట్లాడి మర్యాద చేస్తారు. మీ నాన్నగారు వింటే ఎంత కోప్పడతారో" అంది రాధ.

"ఏయ్ రాధా. నాకన్న తెలిసినట్టు

ట్లా దేవుళ్ళే కాని, నీకేం తెలీదు. వాళ్ళెవరో కాస్తో కూస్తో మావాళ్ళె నెరుగుదురేమో నాకు తెలీదు కాని, వాళ్ళు రేపో మాపో వెళ్ళాక నా మాట నిజమవుతుందని నేను ఘంటాపథంగా చెబుతున్నా కాదంటే పందెం."

"సరే పందెం ఇంటికి పదండి. వాళ్ళని కాస్త పలకరిద్దురు గాని "

గోపాలం నిట్టూర్చాడు. "మళ్ళీ మొదటికొచ్చాం. వాళ్ళెవరో ఎలా వచ్చేశారో చెప్పావు కాదు."

"ఎవరేమిటి? దొంగలని మీరే తేల్చేశారుగా."

"అదుగో అదే వద్దు. ఎత్తిపొడుపులు ఎందుకు మధ్యన. నువ్వు నా కళ్ళముందు స్కూలు ఫైనలు ఫెయిలయినదానివి నా మాట విను ఇలాంటి ఘరానా గోల నేను బాగా ఎరుగుదును... కావాలంటే ఈసారి ఓపాఠం నేర్చుకుందువుగాని. ముందు వాళ్ళెవరో చెప్పు వెళ్ళి పలకరించకపోతే బాగుండదు' అన్నాడు గోపాలం కొంచెం ప్రాధేయపడుతూ.

రాధ చెప్పింది "కందుకుక్కలు వేయిస్తానావిడ పేరు దొడ్డమ్మగారు ఆవిడ కందుకుక్కలు బాగా వేయిస్తారుట. రెండో ఆవిడ బుచ్చికక్కిగారుట. వేపడాలు చేత కాని మనిషని దొడ్డమ్మగారన్నారు. పెరట్లో కూర్చున్నాయన బుచ్చికక్కిగారి భర్త. ఆయన పక్కనున్న అబ్బాయి ఆయన కొడుకు. ఆ పక్కనున్న పిల్ల కోడలు అంటే ఈ దొడ్డమ్మగారికి కూతురన్నమాట

"మరే మాకా చాలా బావుంది" అన్నాడు గోపాలం. కామెంటరీ ఒద్దు. కథ వినండి. ఎవరో వచ్చిన సందడివిని నేను సావిట్లోకి వచ్చేసరికి గోపాలం పెళ్ళానివా అమ్మా అన్నారు అప్పుడు మీవాళ్ళేనుకున్నాను 'పెద్దవాడి గారాబు చిన్న మాట గోపాలం' అన్నారు దొడ్డమ్మగారు. 'మరే ఎప్పుడో రెండు పుష్కరాలకితం చూశాం. బొత్తి సుంటపెనకో' అన్నారు బుచ్చికక్కిగారు 'మరే. నల్లగా చింతపండు ముద్దలా ఎప్పుడూ ఏదో ఓమూల చూసుకుని పీకల్లోకూడా సేవాడు' అన్నారు ఆ పెద్ద కూడున్నాయన. నలుపైతేనేం గుమ్మడిపండంత ఉండేవాడని ."

"చాలు నీ వర్ణన ఎందుకులే అవి తీసేసి చెప్పు. నేనేం నలుపు కాదనలేదుగా.." అన్నాడు గోపాలం

రాధ చెప్పింది. "ఇంతలో వీడు మళ్ళీ కాఫీయా ఓల్టినా అన్నాడు నేను మంచి నీళ్లు కావాలా అంటూంటే.. "

"మీ సామ్మేళం పోయింది గ్లూకోజు కాని వజ్రాలు పొదిగిన వెండిగ్లాసులో పోసివ్వనా అని కూడా అడుగుతారు హూఁ."

"అదే చేశాం చివరికి" అంది రాధ. "వాళ్ల పిల్లకి ఓవల్టీను అరగలేదట ఒంట్లో బాగులేదట వెంటనే ఈ వెధవాయి చడీ చప్పుడూ లేకుండా పరుగెత్తికెళ్ళి పక్కవాళ్ళింట్లోంచి గ్లూకోజు అప్పు తెచ్చేశాడు."

"ఓరేయ్ శంకరం. నువ్వు మీ తాతకి ఉత్తరంరాసి ఈ నెలనించి నీకు కావాల్సిన ఓవల్టీనుకీ పరోపకారార్థం పంచదలచిన గ్లూకోసుకు డబ్బు తెప్పించుకో, నాకు జీతం మామూలుగా చాలేదే కాని..."

"అబ్బ వినండి! వీడలా తెచ్చినందుకు ఆ దొడ్డమ్మగారు అమాంతం పైకెత్తేసి 'నా చిచ్చిపోను నాతండే. ఇలాటిమంచి గుణాలు అందరికి వస్తాయా. పెట్టిపుట్టాలమ్మా' అంటూ బుగ్గలు నొక్కేసి ముద్దెట్టుకుంది ఆవిడజుట్టుపీకేసి ముక్కుగిల్లేసి కిందికి దూకేశాడు .సరే దానికేంగాని ఇంటికి పదండి .."అంది.

"బాణం వేసికొశేద్దును!" అన్నాడు శంకరం

"తప్పమ్మా శంకరం" అంది రాధ.

"ఇంతకీ వాళ్ళెవరో, నేనిక్కడ ఉన్నానని, నేను నేనే అనీ, అది నా యిల్లే అనీ నువ్వేమో ."

"మర్చిపోయా మరే వాళ్ళకి మీ కెలా తెలుసు? ..సంగతేమిటంటే వాళ్ళు తిరపతి వెళ్తూ ఇక్కడ దిగారు ఇక్కడ ఇంజనీరుగారెవరో ఉన్నారట. ఆయన్ని బతిమాలి, కుర్రాడికి ఉద్యోగం వేయించాలని వచ్చారట మొన్ననే పెళ్ళయిందట లెండి. ఆ ఇంజనీరుగారు వాళ్ళకి తెలీదు. చిట్టెమ్మగారని ఇంకో బామ్మగారు ఉండిటలెండి. ఆవిడకి కొంచెం తెలుసుట ఆవిడ సిఫార్సు చేసి ఉద్యోగం వేయిస్తుందిట. మనఇల్లు, మీ పేరు, చెప్పి ఆవిడ వీళ్లనిక్కడికి పంపి తను సరాసరి ఇంజనీరుగారింటికి వెళ్ళిందట. ఇంకా స్నేపట్లో వస్తుందన్నారు .."

గోపాలం ఎగిరి గంతేసినంత పనిచేశాడు.



ట్యూడర్ ఆయిస్టర్ ప్రిన్స్

చురుకైన ప్రతివానికి తగిన వాచీ

ఈ అభివృద్ధిపొందిన క్రొత్త ట్యూడర్ సెల్ఫ్-వైండింగ్ వాచీకి ప్రత్యేకమైన శ్రద్ధ అవసరములేదు మీ చేతి మణికట్టు అత్యంత స్వల్పమైన కదలికకూడ రోటారు యంత్రమును (ఇది రోలెక్స్ పేటెంటు) విశద్ధముగా తిరిగేటట్టుచేసి మీకు ఖచ్చితమైన టైము చూపును

19 జ్యూయలుల యంత్రము; నాన్-మేగ్నెటిక్; ధక్కా ముక్కిలను భరిస్తుంది . దీని సుందరమైన ఆయిస్టర్ కేసు నీరు, దుమ్ము, ధూళియేకాక చెమటల నుండి కూడ వాచీని సురక్షితముగ నుంచును

టూ్యడర్ ఆయిస్టర్ డేట్ వాచీని చూడండి:
ప్రిన్స్‌వలె అదే అందమైన డిజైను, కాని యిది దయలు మీద తారీఖును చూపును.

టూ్యడర్ జెనీవా రోలెక్స్ వారి బాధ్యతతో

దక్షిణ ఇండియాలో ఏకైక డిస్ట్రిబ్యూటరు:
మెస్సర్స్ పి. ఆర్ అండ్ సన్స్ లిమిటెడ్,
మౌంట్ రోడ్, మద్రాసు

★ చుట్టాలొచ్చారు ★

"అరెరె. చిట్టెమ్మగారా! చిట్టెమ్మగారంటే యామినీ.."

"ఏమో మీనో మానో నాకు తెలీదు. చిట్టెమ్మగారట. ధవళేశ్వరంలో మిమ్మల్నెరుగునట. బుచ్చికక్కగారు చెప్పింది."

"చెప్పావు కాదేం. ముందర అది చెప్పవేం. ఎవరో పరాయివాళ్లనుకున్నాను. చిట్టెమ్మగారంటె ఎవరో తెలీదు?- బామ్మగారు.. భద్రాచలం బామ్మగారు - ధవళేశ్వరం ...మువ్వొంకాయకూర. పదపద పద" అన్నాడు గోపాలం

రాధా నవ్వింది. "ఏం అంతతొందర? ఇప్పుడు మీరు చెప్పండి. ఎవరా చిట్టెమ్మగారు. మనింటికెందుకురావాలి. భద్రాచలం ఏమిటి బామ్మగారేమిటి" అంది.

"రాధా అందుకే నిన్ను చిన్నపిల్లన్నాను. చిట్టెమ్మగారంటే.. హుఁ, ఏం తెలుస్తుంది నీకు. చిట్టెమ్మగారు ధవళేశ్వరంలో నా చిన్నప్పుడు మా ఇంటి పక్కవాటాలో ఉండేవారు. ఎంత ధాటీ మనిషి తెలుసా? ఇంజనీరు కాదు జవహర్లాల్ నెహ్రూతో అయినా సరే టకటక మాట్లాడేస్తుంది. నెహ్రూ ఏమిటీ ఆమధ్య నా చిన్నప్పుడు గాంధీగారు వచ్చినప్పుడు ఎందర్నో తోసుకుని వెళ్లిపోయి అయిదురూపాయిలు ఇచ్చి దండం పెట్టింది. గాంధీ బాబూ! నువ్వు చాలా గొప్పవాడివిసుమీ! అంది."

రాధ ఆసక్తి ప్రదర్శించింది.

"ఏయ్ రాధా. గోదావరి వరదలు రావాలి చూసుకో మరి. చిట్టెమ్మగారు గోదారికన్నా ఎక్కువగా పరవళ్ళు తొక్కేది. వీధరుగు మీద కూర్చుని పడవలవాళ్ళనిపిల్చి గోదారిలో కొట్టుకొచ్చే దుంగలు తెమ్మనేది. ఐదారుగురు తెప్పలు వేసుకెళ్లి పుట్టెడైతే పుల్లతెచ్చి పడేసేవారు పెరట్లో. అవటా. వేడివేడి అన్నం ఆవకాయ,పప్పుపులుసూ చేసి వాళ్ళకి సుష్టుగా భోజనం పెట్టేసేది కాని పుచ్చుకునేవారు కాదనుకో.. ఇంక రాధా .. మువ్వొంకాయి ఆవిడే వండాలనుకో. అమృతం. వీసెల లెక్కనే! కాయలక్కాయలు వండేది. వస్తుందిగా రేపు వండమని అడుగుతా. నీకు తెలీదురాధా. తెలిస్తే అలా హేళనగా చూడవు. ఆవిడే తీసుకొచ్చిందన్నమాట ఈతండాని! ఇంతకీ వీళ్ళంతా ఎందుకొచ్చారన్నావు?"

"ఉద్యోగం వేయిస్తుందిట ఈ కుర్రాడికి వరసన మనవడుటలెండి" అంది రాధ కొంచెం హేళన ధ్వనిస్తూ.

"ఉద్యోగం కాదు పట్టాభిషేకం కూడా చేయించగల తాహతుంది తెలుసా ఆవిడకి?"

"పోనీలెండి. ఎలాగో అలా నమ్మకం కుదిరింది వీళ్ళమీద. రక్షించారు ఇంటికి పదండి"

'చిట్టెమ్మగారొచ్చింది కాబట్టి కాని, వాళ్ళ సంగతేమో.. నాకేం నచ్చలేదు. కాపోయినా అంత చొరవ ఏమిటే? పైగా ఆ వేపుడాల పోటీ లేమిటి?"

"బావుంది. ఆయన కంద తినడట. అందుకని బంగాళా దుంపలు వేయిస్తున్నారు. అయినా కాపోయినా ఎందుకండీ వాళ్లనలా ఆడిపోస్తారు. చిట్టెమ్మగారు గట్టిగా చెప్పి ఉండబట్టి వాళ్లు చనువుగా వచ్చిఉంటారు. కాపోతే మీరు బొట్టెట్టి పిలిచినా నిలువెత్తు ధనం పోసినా వస్తారేమిటి?" అంది రాధ.

"అదే రాధా! అక్కడే నీకూ నాకూ తేడా! నేను మనుష్యుల్ని ఇట్టే చదివేస్తా... ఆవలిస్తే..."

"మరే మరే పేగులు లెక్కెట్టేస్తారు. మీరు చాలా గొప్పవారు...పదండి" అంది రాధ.

"అలాగే అంటూవుండు. వాళ్లు వెళ్లాక నీదో పాఠం నేర్చుకుంటావు. అప్పుడో మీరు చెప్పింది నిజం సుమండీ అంటావు అప్పుడు చెప్తానీపని" అన్నాడు గోపాలరావు వెక్కిరిస్తూ.

ముగ్గురూ లేచారు స్వంత ఇంటికి వెళ్లడానికి.

శంకరం రాధ వెంట పట్టుకులాగాను నవ్వాపుకుంటూ."ఏవిట్రా. నీ గోలేమిటి?" అంది రాధ.

పకాపక నవ్వేస్తూ వాళ్ల నాన్న కాళ్లు చూపించాడు శంకరం. రాధ కూడా కొడుకుతో కలిసి నవ్వసాగింది.

"ఏమిటా నవ్వులు" అంటూ వెనక్కు తిరిగాడు గోపాలం. భార్యాబిడ్డల దృష్టి తన పాదాలపై కేంద్రీకరించబడి ఉండడం గమనించి, తక్షణం తనూ అదే పనిచేసి కెవ్వుమన్నాడు.

ఓ కాలికే బూటు వుంది. రెండో కాలికి లేదు.

తను అంతసేపూ కూర్చున్నచోట చూశాడు. లేదు.

"నేనిలా ఒంటికాలిబూటుతోనే మనింటిదగ్గర్నించి వచ్చానా?"అని అతి మెల్లిగా అడిగాడు

"అయితే అప్పుడెందుకు చెప్పలేదు? ఇప్పుడింటికెళ్లడం ఎలాగా?" అన్నాడు గట్టిగా, గబగబా, కోపంగా.

రాధనవ్వడం మానేసింది. కళ్లు నేలకి వాల్చింది. "మీరు మాటతో చనిస్తేగా కొంప మునిగినట్టు ఇక్కడికి పరిగెత్తించారు. అయినా అంత తెలీకపోడం ఏమిటి?" అంటూనే మళ్లీ పకపక నవ్వడం ప్రారంభించిందిరాధ - గోపాలం బూటుకాలు చూసి.

"ఇప్పుడింటికెళ్లడం ఎలాగ?"అన్నాడు గోపాలం.

"బావుంది ఇప్పెయ్యండి"

"ఇప్పేసి నెత్తినపెట్టుకు ఇంటికి మోసుకురానా"

"ఎందుకండీ, ఇది ఇక్కడ పడేసి, అక్కడ దాన్ని ఇక్కడికి తెచ్చి, రెండూ తొడుక్కుని ఇంటికి నడవండి" అంది హేళనగా.

గోపాలం కోపానలం ఇంకా చల్లారలేదు. "అదిమాత్రం ఎలా తెస్తాం.?"అన్నాడు రాధ తెలివితక్కువతనాన్ని చటుక్కున నిరూపిస్తూ.

"రిక్షా పిలవనా నాన్నా" అన్నాడు గోపాలరావు కొడుకు చిరంజీవి శంకరం సమయస్ఫూర్తితో.

బహుమతి రు. 500

(గవర్నమెంటు రిజిస్టర్డు)

తెల్ల వెంట్రుకలను పోగొట్టును

రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము మాసువాసనగల "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది 60సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు బలమిచ్చును. "ఉన్మాదము, తలనొప్పి" వగైరా జబ్బుల రానీయదు "జ్ఞాపక శక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు 3-8 0. 3 సీసాలు రు 9-0-0 సగము నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0. 3 సీసాలు రు. 12/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/-లు 3 సీసాలు రు 18/- లు. ఇది పనిచేయదని నిరూపించిన రు 500/-

GENERAL LABORATARIES,
(H O) P O Rajdhanwar, (H Bagh)

అబలసుధ

స్త్రీ కుసుమ వ్యాధులు అకాల బహిష్టు, ఋతుబద్ధము, ఋతుశూల.ఒడలునొప్పులు, తలనొప్పి, గుండెదడ కాళ్లు లాగుట, మనస్థిమితము లేకపోవుట, నిద్రపట్టకుండుట, నడుమునొప్పులు, బలహీనత, మలబద్ధము, హిస్టీరియా మొ॥ హరించును.

సీసా రు. 3/- వి. పి. రు 1/-

ఇండియన్ మెడికల్ హౌస్

లక్ష్మి టాకీసు రోడ్డు - విజయవాడ-2)

"కాదు పల్లకీ మాట్లాడు మా నాన్న బూటుఒకటి మోద్దురుగాని రండి అని."

"అదికాదు నాన్నా. నీ బూటొక్కటే కాదుగా. అమ్మజోళ్లు రెండుమొయ్యొద్దూ?"

"ఎందుకు?" అన్నాడు గోపాలం రాధ కాళ్లవంక చూడాలని తట్టనందువల్ల కొడుకు కళ్ళలోకి కరీకుగా చూస్తూ.

"అమ్మ ఎర్రముఖమల్ జోడు ఓకాలికీ నీకైరు జోడు ఓకాలికీ తొడుక్కుంది" అన్నాడు శంకరం వినయంగా.

గోపాలం కసితీరా నవ్వేసి కొడుకుని అమాంతం ఎత్తుకున్నాడు. ఈలోగా ఆశ్చర్యపడడం, కెవ్వుమనడం, కోపం తెచ్చుకోవడం వరుస క్రమంలో పూర్తిచేసిన రాధ పొట్టిగాఉన్న కొడుకు నెత్తిన మొట్టికాయ వేయడానికి కొంచెం వంగబోయింది. ఆ క్షణానికే గోపాలరావు కొడుకుని, మెచ్చుకోడానికి పైకెత్తినందువల్ల రాధ శ్రమలేకుండా శంకరానికి తేలికగా మొట్టికాయ వేయబోయింది.

శివుడాజ్ఞలేనిదే చీమైనా కుట్టదంటారు. అలాగే మొట్టికాయలు-తేలిక రకం అయినా సరే పడవని కూడా అనొచ్చు. ఎందుకంటే ఉప్పొంగే వాత్సల్యంకొద్దీ కొడుకుని అక్కున అదుముకున్న గోపాలం తల కొడుకు భుజంమీద, కొడుకు తల గోపాలం భుజంమీద ఆన్చబడడం జరిగింది. అందువల్ల సంకల్పం పర్యవసానం వేరయ్యాయి రాధ ఒకటి తలచగా అలవాటు ప్రకారం దైవం ఇంకొకటి తలచాడు. కొడుకు నెత్తిమీదకి ఉద్దేశించబడిన రాధమ్మచేతి మొట్టికాయని పైన వివరించిన కారణాలవల్ల గోపాలరావు శిరసావహించడం సంభవించింది.

తన్మయానందంలోఉన్న గోపాలరావు కళ్లుతెరచి రాధవంక చూశాడు. రాధ నాలుక్కరచుకు క్షమాపణ కోరుతున్నట్లుగా ప్రాధేయపూర్వకంగా, తప్పు గ్రహించిన దానిలా చూసి, వెలిసిపోయిన రంగుచీర వంటి మందహాసం చేసింది.

"అందమైన చేతివేళ్లు మొట్టికాయలు కూడా గట్టిగానే తగులుతాయి" అన్నాడు గోపాలం.

* * *

మీసాలరావు ఇంటినించి స్వంతఇంటికి వచ్చి మెల్లిగా లోపలికి ప్రవేశించాడు గోపాలరావు సతీసుత సమేతుడై.

సావిట్లో ఓ పిల్ల మామిడిపండు తింటున్నట్లు అభినయిస్తూ రసం గుంజాతిన వంటికీ గోపాలం ఇంటికీ పులిమేస్తోంది.

గోపాలం ఆగి ఆపిల్లవంక కొరకర చూశాడు. "బావుంది" అన్నాడు.గంభీరంగా.

"ఏమ్మే" అని ఒక్క కేక పెట్టే ఆపిల్ల పెరట్లోకి పారిపోయింది పోతూపోతూ మామిడిటెంకని గోపాలం తెల్లపాంటుమీద విసిరి చక్కాపోయింది.

పాంటుకన్న ముందుగా రాధవేపు చూశాడు గోపాలం. రాధ నవ్వు ఆపుకుంటున్నట్లు అతనికి బాగా అనుమానం వేసింది. హూం అంటూ రాధవంక చూస్తూ తరువాతి అడుగు ఆ టెంకమీదే వేసి జారిపడబోయిన గోపాలం పడకుండా రాధ భుజాలే ఆదుకున్నాయి.

"బాగుంది" అన్నాడు గోపాలం కోపంగా. ఇల్లంతా నాశనం అయిపోతోందని నిర్ధారణ చేసుకున్నాడు. బొమ్మల పుస్తకాలూ, బొమ్మలూ, తలగడాలూ మామిడి టెంకా, దాని తొక్కా చెల్లాచెదరుగా పడిఉన్నాయి. నట్టింట్లో చుట్టాల పెట్టే బేడా అడ్డదిడ్డంగా సర్దబడివున్నాయి.

"హు" అన్నాడు గోపాలం నట్టింట్లో ప్రవేశిస్తూ.

"ఏమిటా హుంహులు......వాళ్లువింటే బాగుండదు" అంది వెనకాలే వస్తున్న రాధ.

"హూ" అన్నాడు రాధ చెంగు పట్టుకు వస్తున్న గార్డు శంకరం.

"నువ్వేమిట్రా మధ్య" అంది రాధ.

"ఆవి ఎవరు? ఆ బామ్మగారు? ఈవిడ సంగతి చెప్పలేదేం" అన్నాడు గోపాలం కొంచెం వెనక్కి తిరిగి.

"ఇంకే బామ్మగారండి?"

"అదుగో. ఆ గోడవార. చాముండి కాబోలు. ఉలకక్కుండా పలకక్కుండా చీకట్లో కూర్చుంది. నిద్రకాబోలుసౌఢభ్యం"

ఈసారి రాధ నవ్వు ఆపుకోలేకపోయింది. పొట్ట చేత్తో పట్టుకు విరగబడి నవ్వసాగింది.

ఇంకో సందర్భంలో అయితే రాధ నవ్వినపుడు ఆమె సన్నటి పెదిమలనీ, తెల్లటి పలువరుస తీరునీ, బుగ్గలమీద లీలగా కనపడే సొట్టనీ, నుదురుమీది ముంగురులు సర్దుకునే సన్నటి తెల్లటి వేళ్లనీ, కళ్లకాటుకని వెక్కిరించే బొట్టునీ, సన్నటి నచ్చటి మెడని కౌగిలించుకునే నల్లపూసలదండ పక్కన తెల్లగా మెరిసే ముత్యాలదండనీ గోపాలం వళ్లంతా కళ్లు చేసుకుని చూచి ఆనందించేవాడే.

ప్రస్తుతం అతను ఉక్రోషం పట్టలేకుండా ఉన్నాడు.

"నేను 'హు' అని విసుక్కుంటే తప్పొచ్చింది. నువ్వు ఆవిడెవరో ఆ బామ్మగారిని చూసి నవ్వితే ఫరవాలేదుకదూ?" అన్నాడు గోపాలం.

"బామ్మగారెవరండీ" అంది రాధ నవ్వాపుకుంటూ.

దీ యునైటెడ్ కాఫీ సప్లై కంపెనీ లిమిటెడ్
కోయంబుత్తూరు, దక్షిణ ఇండియా.

ఖమ్మంమెట్టు ఏజెంట్లు: మెసర్సు రాధాకృష్ణ జనరల్ స్టోర్సు, కసబారోడ్డు, ఖమ్మంమెట్టు.
కొత్తగూడెం డిస్ట్రిబ్యూటర్లు: మెసర్సు కొత్తగూడెం కాలరీస్ కో-ఆపరేటీవ్ స్టోర్సు లిమిటెడ్, కొత్తగూడెం.

సర్వ గర్భాశయ వ్యాధులను
పూర్తిగా పోగొట్టి ఆరోగ్యమగు
సంతానమును కలుగజేయును
అని, చోటదొరకును సీసా 2/8

కృష్ణాలేబరేటరి, బెజవాడ

— అమృతము వంటి —

అనంగప్రభాయాకుతి

సుందరమైన యౌవ్వనానికి ప్రకాశవంతమైన తేజస్సుకు ఉత్తమమైనది, ధాతువును గట్టిపరచి వృద్ధిచేయును బలహీనతచెందిన నరములకు శక్తిని పటుత్వమును చేకూర్చును సుఖమైన దాంపత్యజీవితమునకు ఉత్తరవాదముగలసంజీవి 30 మాత్రలు రు 10, 15 మాత్రలు రు. 5.

మదనమంజరి ఫార్మసీ

184, బైరాగిగారు రోడ్డు. మద్రాసు-1.
బెజవాడ-శ్రీవివాస మెడికల్ స్టోర్సు-పార్కురోడ్
రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్ రోడ్
వెల్లూరు:- ఆర్యన్ ఫార్మసీ-బంకురోడ్
ఇతర కేంద్రాలల్లో ఏజెంట్లు కావాలి

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము; సలహాకు జి. వి. రెడ్డి & కో. (రిజిష్టర్డు)
"భాస్కరాశ్రమము"
గోపాలపురం తూర్పుగోదావరి.

★ చుట్టాలొచ్చారు ★

"అదేం. కనబడడం లేదు...ముసుక్కేసుకుని ముంగిలా కూచుంది. కిటికీలొయ్యి కనబడుతుంది"

"అది బామ్మగారు కాదండీ - అవకాయ కుండ. పెద్ద వాసినకట్టిన బాన.... మీ చిట్టెమ్మగారు తొలూకు."

"చాల్లే నవ్వక్కర్లేదు.. పొరపాటు" అని డబాయించబోయిన గోపాలానికి కూడా నవ్వాగలేదు. చిరంజీవి శంకర్రావుకి వాళ్ళ ధోరణి నచ్చలేదు. ఇంటినిండా చుట్టాలుండగా ఇలా విరగబడి నవ్వడం బాగులేదు. ఎంతకీ వాళ్ళ నవ్వులు ఆగవేం అనుకున్నాడు.

"నాతండే! నే చచ్చిపోను. ఎన్నాళ్ళకి చూశాను గోపన్నా.. చిలాకా గోరింకల్లా ఉన్నారు బాబూ. నీ పెళ్లామా ఏవిటది? బాగుంది. మా లక్ష్మిలా ఉంది" అంది అప్పుడే బండిదిగి సావిట్లోకొచ్చిన చిట్టెమ్మగారు మనసులో ఆనందం అంతా మాటల్లో నింపి ఇల్లంతా వెదజల్లుతూ.

"రండి బామ్మగారు రండిరండి రండి ఏయ్ రాధా. ఒరేయ్ శంకరం. ఇలారండి. బామ్మగారు చూస్తారు" అన్నాడు గోపాలం.

"ఏదమ్మాయీ ఇలా వెలుగులోకి రామ్మా.. నా తల్లీ. మా లక్ష్మి నీకుదొరికిందిరా గోపన్నా.. వీడా నీ కొడుకు... అచ్చు నువ్విలా గేఉండేవాడివి చిన్నప్పుడు ఎటొచ్చీ నలుపనుకో..."

"దానికేం లెండి పరవాలేదు. చిన్నప్పటిదో..." గోపాలం ఠక్కుమని ఆగిపోయాడు రాధవంక చూసి.

"అవునుగాని బామ్మగారు. అదేంపనండి. సరాసరి ముందు ఇంటికి రాకుండా?" అన్నాడు.

"వస్తినాగన్నా.. ఇక్కడికి రాకేంచేస్తాను రా. మీ నాన్న ఎడ్రెసు రాసిచ్చాడు. నేనువచ్చిన పని వేరేఉంది. సరే ముందు అది చక్కబెట్టుకుమరీ వద్దామని అటు వెళ్లాను మా వాళ్ళ నిటుపంపి. తీరాచేస్తే ఆ పెద్దమనిషి లేడనుకో."

"ఏమిటో మీరు ముందిక్కడికొచ్చి తరవాత వెళ్లాల్సింది సుమండీ" అన్నాడు గోపాలం.

"నిజమే ఏదో వచ్చినపని చూసుకొచ్చిదామని అలా వెళ్ళా" అంది బామ్మగారు... శంకరం జుట్టు నిమురుతూ.

"అయినా రైలుదిగుతూనే పనేమిటండీ. ముందు ఇంటికొస్తారనుకున్నా." అన్నాడు గోపాలం.

"మరే. నేను అదేఅనుకున్నా, బాబూ. కాని వచ్చినపనిచూడు...అందుకని అక్కే వెళ్లొచ్చిద్దామని..."

"మో ఊళ్ళోదిగితే ముందిక్కడికే వస్తారనుకున్నా సుమండి."

"ఎందుకురాను నాయనా. నీకన్నా నాకెవరు ముఖ్యం. అయితే ఒచ్చినపని మూలాన"

"అయినా కాపోయినా ఎంత కాని కార్యం అయినా ముందు ఇంటికొచ్చి కాస్త ఎంగిలి పడొద్దండి"

"నిజంబాబూ అయితేనేం. పని చూశావూ."

"అవుననుకోండి .అయినా...."

అవ్వా మనవళ్ల సంవాదానికి అంతెక్కడో తెలియలేదు రాధకి. చెడిపోయిన గ్రామఫోనుప్లేటులా ఒక్కచరణమే తిరిగితిరిగి వల్లిస్తున్నారు ఇద్దరూ.

"మీరు రానందువల్ల వీళ్లెవరో తెలీక కొంచెం..." అంది రాధ తెగించి కలుగచేసుకుని.

విషయం అప్పటికి మారింది.

"వాళ్ళు తెలీకపోడం ఏవిటి గోపన్నా. నీకు గ్యాపకం లేదేమో కాని కిందటి పుష్కరం కాక, ఆ కిందటి పుష్కరాలకి గామోసు ధవళేశ్వరం ఒచ్చారు నువ్వప్పుడు ఏణ్ణర్థం వాడివనుకో. అమ్మ, మీ బామ్మ, నాన్న, అంతా బాగా తెలుసు వాళ్లకి. ఆ పెద్దావిడ మా అక్క కూతురు శారద. దాని కూతురు దాని కూతుర్ని బుచ్చిక్కగారు కొడుక్కిచ్చిందన్నమాట." అంది బామ్మగారు.

"రాధ చెప్పిందిలెండి.. రండి నించున్నారేమిటి లోపలికి రండి. నాకసలు మతిఉండదు" అన్నాడు గోపాలం.

"అమ్మలూ దుక్కగిన్నిలో పాలు కాచీ ఒచ్చునా" అని వంటింట్లోంచి కేక వినబడింది.

రాధా గోపాలం, బామ్మగారు శంకరం భోజనాలకి వెళ్ళారు

రాత్రి గోపాలాన్ని ఓ పక్కనా శంకరాన్ని ఓపక్కనా కూర్చోపెట్టుకుని బామ్మగారు కీలుగుర్రం కథ చెప్పింది.

రాధమ్మ శారదనిదగ్గిరకి తీసింది. ఇద్దరూ పెరట్లో పడుకున్నారు.

కొత్తగా పెళ్ళయిన శారద తెల్లటి వెన్నెల్లో వెల్లకిలా పడుకుని, తన తొలి రోజుల అనుభవాలు మెల్లిగా మెత్తగా చెబుతూంటే, రాధ అనిమిషనేత్రాలతో తన అనుభూతుల తెరలగుండా తెల్లటి చల్లటి వెన్నెలనీ, ఆ వెన్నెల అవతల వెలిగే నీలి మాకాశాన్ని, తన్మయురాలై చూస్తూ, మెల్లిగా నవ్వుకుంటూ, శారద

అనుభవాల కబుర్లు ఉపశ్రుతిగా వింటూ నిద్రపోయింది...

పొద్దునే ఇల్లు హడావుడితో నిండిపోయింది. శారద అత్తగారు, మామగారు, దొడ్డమ్మగారు విసిరిన చెణుకులికి, ఆడిన పరాచికాలకి రాధమ్మ కొత్త పెళ్లికూతురికిమల్లే సిగ్గుపడిపోయింది. మొగుడి [illegible]క ధైర్యంగా చూడడానికికూడా సాహసించలేకపోయింది. గోపాలం అంతకన్న కొత్త పెళ్లికొడుకైపోయాడు. వచ్చినవాళ్ళందరికీ ఎడతెగని మర్యాదచేసేస్తున్నాడు. ఆఫీసుకు సెలవుకూడా పెట్టేశాడు. బద్ధకాన్ని తరిమేసి, కూరలసంచి పట్టుకుని బామ్మగారిని వెంటపెట్టుకుని బజారుకెళ్లి సంభారాలు తెచ్చేశాడు. హొటల్నించి ఇడ్డెన్లు కాఫీ తెప్పించేసి శారదకీ ఆపిల్ల మొగుడికీ పిల్లలకీ, ఆ పెద్దాయనికీ స్వయంగా అందిచ్చాడు. ఆయనకి చుట్టలుకూడా తెచ్చిచ్చాడు.

పదిగంటలయేసరికి తెర్లుతున్న పప్పు పులుసు ఘాటుకు ఇరుగిల్లూ పొరుగిల్లూ కూడా ఘుమఘుములాడిపోయాయి. భోజన కస్తూరి పరిమళం పేట్రేగిపోయింది.

చిట్టెమ్మగారు వన భోజనాలకి వంటేటంత ధాటీగా పొత్తుపంచ (పట్టుపంచ) కట్టుకుని అడ్డెడు బియ్యపు గిన్ని అవలీలగా దించి అక్కడ పెట్టేసింది. నవనవలాడే వంకాయలు రెండు వీశలు కారం కూరి ముప్పొంకాయ కూర చేసేసింది. ఆముందు సాయంత్రం తన వేపుడు సామర్థ్యం గురించిపొగుడుకుని, బుచ్చికక్క గారిఅసామర్థ్యాన్ని హేళన చేసిన దొడ్డమ్మగారికి చిట్టెమ్మగారి సామర్థ్యం తెలుసు కాబట్టి ఆవిడ మామూలుగా ఉంది కాని, మిగతా జనాభా అంతా ముక్కుమీద వేలేసుకుని హారా బామ్మగారూ! అని ఆశ్చర్యపోయారు.

వంటింట్లోంచి గోపాలం సావిట్లోకి వచ్చాడు. శారద మావగారు(ఆయన పేరు గోపాలం అడిగి తెలుసుకోలేదు) గోపాలం పుస్తకాల బీరువాని అల్లకల్లోలం చేసేస్తున్నాడు ఒకపక్క. ఇంకోపక్క ఆయన కుమార రత్నం గోపాలం టై కట్టుకుని కోటు తొడుక్కుని అద్దంలో చూసుకుంటున్నాడు. నిన్న తనమీద మామిడి టెంక విసిరిపోయిన తాటకి ఒక మూల కూర్చుని గోపాలం కొడుకు శంకర్రావు బొమ్మల్ని విరగ్గొట్టడానికి ప్రయత్నిస్తోంది శ్రద్ధగా. శంకరం విలాసంగా చూస్తున్నాడు. "మా నాన్న మళ్ళీ కొంటాడులే" అన్న ధీమా వాడి చిరునవ్వులో గోపాలానికి కనబడింది.

"లాభం లేదు. జాగ్రత్తపడాలి మనసా" అనుకున్నాడు గోపాలం పెదవి విరచి.

అతను అదివరకు పుస్తకాల్లో చదివిన ఘరానా దోపిడీ కథలు, అక్కడక్కడా విన్న దోపిడీ సందర్భాలూ మననం చేసుకున్నాడు.

నిశ్శబ్దంగా వెనక్కెళ్ళిపోయి రాధని పిలుచుకొచ్చి చూపించాడు. "హు" అన్నాడు. "చూసుకో నేను చెప్పింది నిజమవునో కాదో చూసుకో" అన్న ధోరణిలో.

రాధ నిర్లక్ష్యంగా నవ్వింది. "ఈమాత్రానికే వాళ్లని దొంగలంటారా. అయ్యొ తెలివా?" అన్న అర్థం స్ఫురించేవిధంగా.

"ఇంతకన్న ఏం కావాలి. కనబడటంలేదు? ఆయన పుస్తకాలు కొన్ని ఓపక్కన తీసి జాగ్రత్తపడడం - ఆ కుర్రాడు నా సూటు టై వేసేసుకుని కులకడం - ఆ తాటకి మన పిల్లాడి బొమ్మలూ పుస్తకాలూ పనిగట్టుకు నాశనం చెయడం. కనబడటంలేదు?" అన్నాయి గోపాలం కళ్లు.

"పోదురూ మీరన్నిటికీ ఇంతే. నాకేం అందులో తప్పు కనబడలేదు. ఇందులో భయానికేం ఆస్కారం లేదు" అన్నాయి రాధమ్మ అరమోడ్పు కళ్లూ, కొనతేలి, నిర్లక్ష్యాన్ని ద్యోతకపరచే ముక్కూ కలిసి.

"చెబితే వినకపోతే చెడితే చూడమన్నారు. ఇంతకన్నా నేనేం చేస్తాను?" అన్నాయి గోపాలం పెదిమ విరుపూ, అమెరికా కథానాయకులవలె ఎగరేసిన భుజద్వయమూ.

శారద మామగారు ఈ దంపతులను చూశాడు. "రావోయ్ గోపాలం రా. నుంచుంటావేం కూర్చో" అన్నాడు.

"అబ్బే పనుందండి. అలా వెళ్ళొస్తే ఇప్పుడే." అనేశాడు గోపాలం ఏం తోచక.

"ఎక్కడికీ" అని రాధమ్మ కళ్లు ఆశ్చర్యపోతూ ప్రశ్నించాయి.

"నా యిష్టంవచ్చిన చోటికి. ఈ ఇంట్లో నామాట విననివాళ్లకి నేను చెప్పడం ఎందుకు?" అంది చరచరవెళ్లి గుమ్మం దాటుతున్న గోపాలరావు కోటు.

* * *

సరాసరి కాఫీహోటలి కెళ్లిపోయాడు ఎక్కడి కెళ్ళాలో ఆలోచించదలచుకున్న గోపాలరావు.

"పని లేకపోతే నాతో రారాదు

కుమారి మాత్రలు

(India Govt. Regd.)
యే పరిస్థితిలోనైనా సరే ఆలస్యమైన. లేక నిలచిపోయిన బహిష్టును వెంటనే క్రమపరచును. బాధలు కలుగనీయదు.

Normal రు. 3/-
Special రు. 5/- Extra Special రు. 8/-
(వి. పి. అదనం)
Mrs. P. Devee F. D. S. (P A) Calcutta-40.
Stockist: ఇండో మెడికల్ సప్లయిస్,
29, వైద్యనాథ ముదలివీధి, మద్రాసు-1.

చర్మపుబాధలకన్నిటికి
"సైబాల్"

చర్మవ్యాధు లన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, విష క్రిమి నాశనియై త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధికెక్కింది. కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కాబిస్, మొటిమలు, తామర, కాళ్లపగుళ్లు, వ్రణములు, మొదలైన వాటిని కుదుర్చడంలో అద్భుతంగా పనిచేస్తుంది.

బిడ్డల ఆరోగ్యమునకు ప్రసిద్ధిచెందినది.
"రమణీస్ బేబి గ్రైప్"
తయారీదార్లు
ది సౌత్ ఇండియన్
మాన్యు ఫాక్చరింగ్ కంపెని, మధుర.
డిస్ట్రిబ్యూటర్లు:
సీతారామ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్
విజయవాడ, సికింద్రాబాద్.
బరంపురం (గంజాం), బొంబాయి.

"ఓయ్! గోపాలం! చిన్న రాచకార్యం చక్కపెట్టాలి." అన్నాడు కిళ్ళీకొట్టుదగ్గిర కనబడిన స్నేహితుడు. అతనిపేరు అప్పారావు. వయసు 28. వృత్తి సిగరెట్లు కాల్చడం. ఆస్తి బోలెడు ప్లస్ ఒక కారు. సరదాలు అమ్మాయిలని ప్రేమించడం. సద్గుణాలు పుష్కలం. దుర్గుణాలు: చూడుడు అభిప్రాయములు: అభిరుచులు: ఆత్మస్తుతి, పరుల ప్రశంసలందుకోడం. అభిప్రాయాలు: లోకంలో సర్వజ్ఞులుఏదారాగురు. అందులో తను ఒకడో, ఇద్దరో. దుర్గుణాలు మచ్చుకోసం వెతికినా కనపడే అవకాశంలేదు. సైడు హాబీలు: ఉద్యోగాలు లేనివాళ్ళకి వేయించడం, ఉన్నవాళ్ళవి తీసేయించడం. దైనందినీయం: పోట్లాటలు తేవడం, పరిష్కరించడం. మాటల రవాణా.

"ఎక్కడికి?" అన్నాడు గోపాలరావు.

"ఇక్కడే ఓ ఇంజనీరుగాడింటికి. మావాడొకడికి ఉద్యోగం వేయిద్దామని." అన్నాడు అప్పారావు.

"ఐతే నేనెందుకు మధ్య."

"చూద్దుగాని నా తడాఖా. ఇదివరకటి ఇంజనీరుగాడు నా చేతుల్లో కీలుబొమ్మలే. వీడు కొత్తవాడు - కుర్రాడుట. లంచాలు పుచ్చుకోడని విన్నాను. పాతవాడయితే వందరూపాయల ఉద్యోగం ఇస్తే మామూలుగా మూడు నెలలపాటు ఆశ్రయించినవాడి జీతం తీసుకునేవాడు...వీడికిమాత్రం ఆశ్రయించేవాడికి చదువు రావడం, బుద్ధిమంతుడుగా ఉండడం ముఖ్యంట. సిఫార్సులేకపోయినా చాలమందికి ఉద్యోగాలు వేశాడుట. మావాడు అడ్డగాడిద అనుకో. అయితేనేం నేను మాట్లాడివేయిస్తా" అన్నాడు అప్పారావు ధీమాగా.

"నీకు తెలుసా?"

"కొద్దిగా..." అన్నాడు అప్పారావు కారుడ్రైవుచేస్తూ. శారద మొగుడికి చిట్టెమ్మగారు ఉద్యోగం వేయించేదికూడా ఈ ఇంజనీరు దగ్గిరే కామకదా కొంపతీసి!" అనుకున్నాడు గోపాలం.

* * *

పన్నెండు గంటలయింది. ఇంజనీరుగారు ఇంట్లో గోపాలం సమక్షాన అప్పారావు శత విధాల పలుకుబడి వినియోగిస్తున్నాడు. ఇంజనీరుగారికి 35 ఏళ్లకన్న ఉండవు. పచ్చగా పుష్టిగా ఉన్నాడు. కళైన ముఖం. పొడగరి.

"అయినా అడ్డగాడిదలకి ఉద్యోగం ఎలా ఇవ్వనండి! మీరే చెబుతూంటిరి మీవాడు అడ్డగాడిద అని." అన్నాడాయన అప్పారావు సోది విని విని విసుగెత్తి.

"నిజమేననుకోండి" అన్నాడు అప్పారావు.

"ముమ్మాటికీ నిజం...నా కు తెల



వైద్యశాల

చిత్రకారుడు: పి. కె. ప్రభాకర్.

★ పుట్రాలొచ్చారు ★

విప్పించండి. భోంచెయ్యాలి" అన్నాడాయన కొంత చిరాకుగా.

గోపాలానికి మనసు చివుక్కుమంది ఆయన ఎంతమంచివాడైనా ఇంటికొచ్చిన వాళ్ళని వెళ్లమంటున్నందుకు.

"ఇంజనీరు బాబూ! ఉన్నారా!" అంది సుపరిచిత స్వరం.

"ఎవరండి" అంటూ ఇంజనీరుగారు ఆఫీగదిలోంచి లేచి సావిట్లోకి వెళ్ళాడు.

గోపాలం కొంచెం తొంగిచూశాడు.

చిట్టెమ్మగారు నెత్తిమీద ఆవకాయ కుండ, కుడిచేతిలో టిఫినుకారేజి పట్టుకుని నిండుగా నవ్వుతూనించుంది.

"ఎవరమ్మా" అన్నాడు ఇంజనీరుగారు.

"నేను బాబూ చిట్టెమ్మని నువ్వెరగవు కాని మీనాన్నా వాళ్ళూ మా పొరుగింట్లో ఉండేవారు ఇదివరకు. ఏం గొప్పహృదయమని! ఆయనది." అందావిడ.

"అయ్యో నెత్తిమీద బరువుతో నించున్నారే. ఉండండి సాయంపడతా దింపండి" అంటూ నెత్తిమీద బాన దించారు ఇంజనీరు గారు.

"ఇదంతా ఏమిటంటే మీఅమ్మ సోంపేట నించి ఉత్తరంరాసింది బాబూ నీకు ఆవకాయంటే ఇష్టమని. ఏదో కొద్దిగా పెట్టి తిరపతి వెళ్తూ, ఇక్కడ దిగి తెచ్చాను. చూడు బాబూ. ఇదుగో ముద్దంకాయ కూర కూడాను. లోపలికి పద భోంచేద్దు గాని ముందు. మనవరాలేదీ!...మా లక్ష్మి...."

ఇంక మాటలు వినబడలేదు. ఇరవై నిముషాలదాకా. అప్పారావు వెళ్లిపోయినా గోపాలం కూర్చున్నాడు చిట్టెమ్మగారి కోసం అని.

భోజనాలై సావిట్లో కొచ్చారు. "చిట్టెమ్మగారూ! జన్మలో ఇంత రుచి అయిన కూర తినెరగనుసుమండి. ఆవకాయ అమోఘంగా వుంది లెండి. మా అమ్మ చెప్పడం, మీరు తేవడం, కాపోయినా కబురంపకపోయారటండీ బంట్రోతును పంపుదును" అన్నాడు ఇంజనీరుగారు.

"అయ్యో మడిగట్టుకు వేసిన ఆవకాయ బంట్రోతుచేత ఎలా మోయిస్తాం బాబూ. అయినా తప్పేముందిలే" అంది బామ్మగారు.

"సరే. ఇంత మిట్టమధ్యాహ్నం ఎండలో మా యింటికొచ్చి, భోంచేయకుండా వెళ్ళడం భావ్యంకాదు బామ్మగారూ అంది" ఇంజనీరుగారి సన్నటిభార్య సన్నని గొంతుతో.

"బామ్మగారు ఇవాళ మీరు మాయింట్లో ఎంగిలి పడకపోతే నామీద ఒట్టే."

"కావలస్తే మళ్లీ మడిగట్టుకు ఒండుతాను. మీలాంటివారు మా యింటికి రమ్మంటే వస్తారా! మళ్లా మళ్లా" అంది ఇంజనీరు గారి భార్య.

గోపాలానికి ఆనందంతో ఒళ్లు పులకరించింది. చిట్టెమ్మగారికి జరుగుతున్న గౌరవానికి.

"మీరు భోంచెయ్యక తప్పదు" అన్నాడు ఇంజనీరుగారు.

"ఇంజనీరుబాబూ..." అంది చిట్టెమ్మగారు గంభీరంగా. ఇవతలగదిలో గోపాలం చెవులురిక్కించుకు వింటున్నాడు. "ఇంజనీరుబాబు! నేను నిన్ను అడిగేది ఈపూటకి భిక్షకాదు. శాశ్వతభిక్ష. నా చెల్లెలు అల్లుడికి సర్కారులో ఉద్యోగం వేయించు నాఘటం మహరాజులా వెళ్లిపోతుంది. నాకేం బెంగలేదుకాని నాచెల్లెలికున్నదల్లా ఒక్కగా నొక్కబిడ్డ. దాన్ని ఆ అయ్య చేతులో పెట్టింది. అతగాడే వాళ్లని గట్టెక్కించాలి. వాడైనా బుద్ధిమంతుడు. యోగ్యుడు. మెట్రిక్లేషన్ పరిక్ష ఇచ్చాడు. మావూళ్లోనే ఉద్యోగం కాళీ అయిందిట. నువ్వేఇవ్వాలిట. అందుకని ఆ ఉద్యోగభిక్ష పెట్టు ఇంజనీరుబాబూ" అంది చెంగుపట్టి.

రెండుక్షణాలు నిశ్శబ్దం ప్రవర్తిల్లింది. గోపాలం నరాలుగ్గబట్టి కూర్చున్నాడు.

"అలాగే చిట్టెమ్మగారూ. ఆనక అబ్బాయినోసారి పంపించండి. మాట్లాడి .."

"నీఇల్లు వెయ్యిళ్లైమొదలై ... నా తండ్రి నాతండి...ఒస్తా బాబూ" అంది చిట్టెమ్మగారు.

* * *

ఆ సాయంకాలమే చిట్టెమ్మగారు, చెల్లెలూ, పిల్లలూ అంతా తిరుపతి బయలుదేరి వెళ్లిపోయారు గోపాలాన్ని, రాధనీ, శంకరాన్నీ శతవిధాల ఆశీర్వదించి.

"రాధా నువు చాలా తెలివైనదానివి. మనుషులశక్తి మంచితనంలో గొప్పతనం కొద్దిగా చిట్టెమ్మగారు చూపించింది. నాకు అంచనాలు కట్టడం అట్టేబాగారాదు" అన్నాడు ఆరాత్రి నిద్ర కుపక్రమించిన గోపాలం.

రాధ మెత్తగా నవ్వింది. "చిట్టెమ్మగారేవిటి... వాళ్లుకూడాఎంతమంచివాళ్లని..." అంది.

గోపాలానికి పూర్తిగా నమ్మకం కుదరలేదు శారద మావగారిమీద. "మరే మరే" అన్నాడు ముక్తసరిగా.

మర్నాడు పొద్దున్నే కాఫీ పొడుండబ్బా కాళీ అయిన సైనం గుర్తించబడింది. అటు మొన్ననే తేవలసింది. నిన్న మొన్నటి హడావిడిలో మర్చిపోవడం జరిగిందన్న సంగతికూడా గ్రహించబడింది.

"మరచెంబుతే హోటల్నించి కాఫి తెస్తా" అన్నాడు గోపాలం చొక్కా వేసుకుంటూ.

మరచెంబు ఎంత వెతికినా కనపడలేదు.

"చూశావా...హూం. నేను చెబితే నమ్మవా. నాకు తెలుసు" అన్నాడు గోపాలం విజయగర్వంతో.

రాధ మాట్లాడలేదు. తల వంచుకుని జర్మన్ సిల్వర్ గిన్నె ఇచ్చింది కాఫీ తేవడానికి.

కాఫితాగి మళ్లా ప్రస్తావించాడు.

"పోనీలెండి. మాబామ్మ పెళ్లినాటి చెంబది. సొట్టలుకూడా పడింది. పొరపాటున పట్టికెళ్లుంటారు." అంది రాధ.

"అదే నేనూ అనేది ఘరానా పొరపాట్లంటే ఇవే" అన్నాడు గోపాలం.

భోంచేసి, ఆఫీసుకు బయల్దేరేముందు సిగరెట్టు అంటించి పడకకుర్చీలో విశ్రమించాడు.

ఎదురుగుండా నట్టింట్లో కావడిపెట్టి కింద ఏదో మెరుస్తున్నట్టు కనబడింది. పక్కనేకూర్చుని తమలపాకులు వేసుకుంటున్న రాధకూడా అది గమనించింది. చటుక్కునవెళ్లి మెరుస్తున్న సరుకుని బయటికి తీసింది.

"ఏమిటది?" అన్నాడు గోపాలం రాధ ఆసరుకుని చెంగుచాటున దాచుకోడం చూసి.

"అబ్బే. ఏంలేదు. మరచెంబు ఇత్తడిది కాదులెండి కంచుది. పాతది కాదులెండి. కొత్తది. మనది కాదులెండి. మన చుట్టాలది. ఇది దొంగతనం కాదులెండి. పొరపాటు" అందిరాధ ★



నారసింహ లేహ్యము

బంగారు చేర్చబడినది. మేహము, నిర్వీర్యము, నిస్సత్తువ, శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

40 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 15 అ.

వి. సి. ఏ. & కంపెని. "ఆయుర్వేదసమాజం" పెరిదేపి- నెల్లూరు జిల్లా.